నీలగిరి నిత్యపద్యం
కందం

నవ్వే యారోగ్యమనిరి,
నవ్వే చేటనిరిగదర నాల్గువిధములన్
నవ్వడమా వలదాయని
నవ్వున్ వచ్చెను మనమున నాకును విరివిన్

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి

RNI - TELTEL/2023/87644


# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 144 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 21-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00



## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

- ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు

న్యూఢిల్లీ,
ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం -మిగతా 2 లో




# హైదరాబాద్ అభివృద్ధికి ఏందరో కృషి

## అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల

- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్

హైదరాబాద్ ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా -మిగతా 2 లో



## 30 రోజులు జైల్లో ఉంటే పదవులు గోవిందా

- పీఎం, సీఎం, మంత్రులెవరైనా.. పదవి ఊస్టే !
- తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం
- కీలకమైన బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా
- బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు
- ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన


న్యూఢిల్లీ,
తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా..కీలకమైన బిల్లును అమిత్ షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెరెస్టయి వరుసగా 30 రోజుల పాటు- జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి -మిగతా 2 లో

## ఆన్లైన్ గేమింగ్ యాప్స్ కు బిగ్ షాక్..

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- ఉల్లంఘిస్తే మూడేళ్ల జైలు శిక్ష , రూ.కోటి వరకు జరిమానా
- ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయం ఉన్నవారికి అదే శిక్ష

న్యూఢిల్లీఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలకు చెక్ పెడుతూ కేంద్రం తీసుకువచ్చిన 'ది ప్రమేషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు-2025' బిల్లుకు లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. కేంద్ర ఎలక్ట్రానిక్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో బుధవారంనాడు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. బెట్టింగ్ యాప్‌లకు కొంతమంది బానిస అవుతుండటం, -మిగతా 2 లో





## ఫలించిన తెలంగాణ ఏంపీల పోరాటం

- 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- ఏంపీలను అభినందించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,
రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా -మిగతా 2 లో



# హైదరాబాద్లో గిగ్ వర్కర్ల సమస్యలు


### కాలంతో పోటీపడినా కురవని కాసులు

- గిగ్ వర్కర్లకు తీరని కష్టాలు
- గిగ్ కార్మికులను వేధిస్తున్న సమస్యలు
- డెలివరీ, ట్రాన్స్పోర్ట్ చేస్తున్నవారికి ఇబ్బందులు
- "నీలగిరి ఎక్స్ ప్రెస్" ప్రత్యేక కథనం






హైదరాబాద్ ఆగస్టు 20 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )
రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్కి చెందిన నాగరాజు కొన్నేళ్లుగా ఓ సంస్థలో గిగ్ కార్మికుడిగా పని చేస్తున్నారు. ద్విచక్రవాహనంపై ప్రయాణికులను గమ్యస్థానానికి తీసుకెళ్తుంటాడు. ఇటీవల అర్ధరాత్రి ఒకరిని ఎల్బీనగర్ నుంచి ఉప్పరపల్లికి తీసుకెళ్లాడు. ఛార్జీ రూ.300 అయిందని చెప్పాడు. అవతలి వ్యక్తి ఇవ్వకుండా తీసుకువచ్చినందుకు ఛార్జీలు అడిగినందుకు భౌతిక దాడికి పాల్పడ్డారు. దీంతో నాగరాజు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరారు. ఈ ఘటనపై సంస్థ దృష్టి తీసుకెళ్లగా తమ బాధ్యత కాదని చేతులెత్తేసింది. ఈ ఘటనలో ఆరోగ్యంతో పాటు అతనిపై ప్రభావం చూపింది. ఇది ఒక్క నాగరాజుకే ఎదురైన సంఘటన కాదు. పలువురు -మిగతా 2 లో



## పిఠాపురం మహిళలకు పవన్ కానుక

- శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీవ్రతాలు
- పదివేలమంది ఆడపడచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణి

అమరావతి,ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
శ్రావణమాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా పిఠాపురం మహిళలకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కానుక ప్రకటించారు. 10 వేల మంది ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణీ చేయాలని ఆయన నిర్ణయించారు. పిఠాపురంలోని శ్రీ పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక -మిగతా 3 లో

## తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

### దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంపు




హైదరాబాద్,
తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు- పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి 2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకుకి కి -మిగతా 2 లో

## మేడారం మహ జాతర నిర్వహణకు నిధులు మంజూరు

### రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ



హైదరాబాద్, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు -మిగతా 2 లో

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

(మొదటి తరువాయి)

వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్ట్రాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# హైదరాబాద్లో గిగ్ వర్కర్ల సమస్యలు

(మొదటి తరువాయి)

గిగ్ కార్మికులు ఇలాంటి ఘటనలు తరచూ ఎదుర్కొంటున్నారు. ఆర్థికంగా నష్టపోవడమే కాదు శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించాలని వారు కోరుతున్నారు.

**- హైదరాబాద్లో 70 వేల మంది పని చేస్తున్నారు**

ఉన్నత విద్య కోసం హైదరాబాద్కు వచ్చే విద్యార్థులు, నిరుద్యోగులు గిగ్ వర్కర్లుగా మారుతున్నారు. పాకెట్ మనీ కోసం, వారి కనీస అవసరాల కోసం ర్యాపిడో, ఓలా వంటివి నడుపుతున్నారు. అలా వచ్చిన డబ్బుతో కాలాన్ని వెళ్లదీస్తున్నారు. కాలంతో పోటీపడి పని చేసినా డబ్బులు మాత్రం కనిపించడం లేదు. జోరు వానలోనూ సమయానికి డెలివరీ చేసేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్లో ప్రస్తుతం ఫుడ్ డెలివరీ, క్యాబ్, హోమ్ సర్వీస్ టెక్నీషియన్లు, నిత్యవసర సరకుల డెలివరీ విభాగాల్లో దాదాపు 70 వేల మంది పని చేస్తున్నారు. ఇటీవల పలువురు సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఉద్యోగులకు నిర్ణీత వేతనం కాకుండా డెలివరీ చేసిన ఆర్డర్ల సంఖ్య ఆధారంగా




డబ్బులు ఇస్తారు.

**- ఎదురవుతున్న ఇబ్బందులు...**

రోజూ పదినుంచి పన్నెండు గంటలు కష్టపడినా రూ.500 కూడా సంపాదించడం బాధపడుతున్నారు. నిరంతరం వాహనాలు నడపడంతో నడుము నొప్పితో బాధపడుతున్నామన్నారు. వినియోగదారులు పికప్ చేసుకునేలోపే రైడ్ క్యాన్సల్ చేస్తున్నారు. వారి కోసం 2- 3 కిలోమీటర్లు వెళ్లినా కంపెనీ రూ.4-6 మాత్రమే ఇస్తోంది. భారీగా ట్రాఫిక్ ఆగుతుండడంతో అనుకున్న రైడ్‌లు పూర్తి చేయలేకపోతున్నామని దీంతో ప్రోత్సాహకాలు పొందలేకపోతున్నామని ఆవేదనకు గురవుతున్నారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు చేరుతుండడంతో గమ్యానికి చేరుకోవడం ఇబ్బందిగా మారుతోంది. కొన్నిసార్లు ఎవరైతే ఆర్డర్ చేశారో వారి నంబర్ కలవదు. ఆర్డర్ డిలే అవ్వడంతో ఫిర్యాదులు వస్తుంటాయి.

**- కరువైన భద్రతా...**

ఈ తరహా కార్మికులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదు. ఆర్డర్‌ను వీలైనంత తొందరగా అందించాలని అపసవ్య మార్గాల్లో ప్రయాణించడం, సిగ్నల్ జంప్ చేయడం ద్వారా ప్రమాదాల బారిన పడుతున్నారు. జరిమానాల పాలవుతున్నారు. కొన్నిసార్లు ఆలస్యం కారణంగా ఆర్డర్ క్యాన్సిల్ చేస్తున్నారు. అది రివ్యూపై ప్రభావం చూపుతోంది.

**ఇతర రాష్ట్రాల తీసుకుంటున్న చర్యలు**

గిగ్‌కార్మికుల సంక్షేమం, జీవన ప్రమాణాలను పెంచడానికి రాజస్థాన్, కర్ణాటక ప్రభుత్వాలు 'గిగ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ రిజిస్ట్రేషన్ వెల్ఫేర్' చట్టం తీసుకొచ్చాయి. తెలంగాణ సర్కార్ వీరి సమస్యల పరిష్కారానికి సరైన విధానం రూపొందిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.


# తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

(మొదటి తరువాయి)

సంబంధించి లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో ఎక్సైజ్‌శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

# పిఠాపురం మహిళలకు పవన్ కానుక

(మొదటి తరువాయి)



అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు ఏర్పాట్లు చేశారు. 22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మీ వ్రతాలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 5 విడతలుగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తారు. ఒక్కో బ్యాచ్‌కు ఒక్కో అమ్మవారి పేరున అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని నామకరణం చేశారు. ఉదయం 5 గంటల నుంచి 12.30 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత వచ్చే ఆడపడుచులకు కూడా పసుపు, కుంకుమ, చీరలను కానుకగా అందిస్తారు. మొత్తం 10 వేల మంది ఆడపడుచులకు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన కూపన్ల పంపిణీ గురువారం నుంచి ప్రారంభమవుతుంది. కూపన్లపై సమయం ముద్రించి ఉంటు-ంది. ఆ సమయానుసారం వ్రతానికి ఏర్పాట్లు- చేసుకోవాలని మహిళలకు సూచించారు. చీరలను దేవాలయ సిబ్బంది, పోలీసులు, జనసేన వాలంటీర్లు పంపిణీ చేయనున్నారు.

# మేడారం మహా జాతర నిర్వహణకు నిధులు మంజూరు

(మొదటి తరువాయి)



ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

(మొదటి తరువాయి)

చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

# 30 రోజులు జైల్లో ఉంటే పదవులు గోవిందా

(మొదటి తరువాయి)

తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు.ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు- జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్లు శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది.

# ఆన్లైన్ గేమింగ్ యాప్స్ కు బిగ్ షాక్..

(మొదటి తరువాయి)

మనీలాండరింగ్, ఆర్థిక అవకతవకలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో కేంద్రం ఈ బిల్లు తీసుకువచ్చింది. బిల్లుపై అశ్వని వైష్ణవ్ మాట్లాడుతూ, ఈ-స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందన్నారు. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు తెలుపుతోందని, తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటుకు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటుపడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల జైలు కానీ రూ.కోటి జరిమానా కానీ, రెండూకానీ విధించాలని బిల్లులో ప్రతిపాదించారు. ఈ గేమ్స్‌కు సంబంధించి అడ్వర్టయిజ్‌మెంట్లలో భాగం పంచుకుంటే గరిష్టంగా రెండేళ్ల జైలు, రూ.50 లక్షల జరిమానా విధిస్తారు. వీటి ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయం ఉన్న వారికి గరిష్టంగా మూడేళ్ల జైలు, రూ. కోటి జరిమానా ఉంటుంది.

# ఫలించిన తెలంగాణ ఏంపీల పోరాటం

(మొదటి తరువాయి)



కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

## 2025 ఆగస్టు 21, గురువారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
శ్రావణ మాసం (అమాంత)
కృష్ణపక్షం
తిథి
త్రయోదశి: ఆగస్టు 20 రాత్రి 01:12 -ఆగస్టు 21 ఉద. 11:20 వరకు
చతుర్దశి: ఆగస్టు 21 ఉద. 11:20 - ఆగస్టు 22 ఉద. 08:49 వరకు
నక్షత్రం
పునర్వసు: ఆగస్టు 20 సా. 04:33 - ఆగస్టు 21 సా. 02:42 వరకు
పుష్యమి: ఆగస్టు 21 సా. 02:42 - ఆగస్టు 22 రా. 01:14 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:27 - 5:13
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:46
అమృతకాలం: మధ్యాహ్నం 12:41 - 2:12
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 1:42 - 3:14
యమగండం: ఉదయం 6:03 - 7:35
దుర్ముహూర్తం: ఉదయం 10:26 - 11:18 మధ్యాహ్నం 3:34 - 4:25
వర్జ్యం: మధ్యాహ్నం 12:41 - 2:12

# ఘనంగా రాజివ్ గాంధీ జయంతి



**నల్లగొండ ,ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి యొక్క సేవలను కొనియాడారు.రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన వారిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండబెట్లలో బ్రిడ్జి నిర్మాణం తక్షణం చేపట్టాలి

- బీజేపీ డిమాండ్
-ప్రత్యామ్నాయ మార్గం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు



**నాగర్‌కర్నూల్,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎండబెట్ల గ్రామంలో కేసరి సముద్రం వద్ద విపరీతంగా నీరు ప్రవహిస్తున్నా, ప్రభుత్వం కనీస వసతులు కల్పించకపోవడం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ టౌన్ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదకర మూల మలుపు వద్ద అనేకమంది చెరువులో పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. గత ప్రభుత్వాలు బ్రిడ్జి నిర్మాణంపై హామీలు ఇచ్చినా అమలు చేయలేదని విమర్శించారు. వర్షాల కారణంగా దినసరి కార్మికులు, చిన్న పిల్లలు, విద్యార్థులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోకపోతే, గ్రామస్తులతో కలిసి రోడ్డు దిగ్బంధన, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సతీష్ కుమార్, నాగమణి, అనిల్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత రహదారుల పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ దీపక్
-ప్రజా రక్షణ, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి



**మంచిర్యాల, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారుల పనులను త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. భీమారం మండలం పరిధిలో గర్రెపల్లి సమీపంలోని రహదారిని పరిశీలించిన ఆయన, ప్రజల రక్షణ కోసం బందోబస్తు చర్యలు, పునరావాస ఏర్పాట్లు కొనసాగుతున్నాయని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయంలో 24 గంటల కంట్రోల్ రూమ్, 3 ఎస్ డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు, కస్తూరిబా బాలికల విద్యాలయం, ఇంటర్మీడియట్ గదుల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ విద్యా -ఆరోగ్య రంగాల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# చెన్నారం-అనంతారం రహదారి నిర్మాణం తక్షణం చేపట్టాలి : సీపీఎం



**నల్లగొండ, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతులకు ప్రాణాధారంగా మారిన చెన్నారం-అనంతారం రహదారి పూర్తిగా గుంతలమయమై, రాకపోకలకు అడ్డుగోడగా మారిందని సిపిఎం మండల కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. బుధవారం జి. చెన్నారం గ్రామంలో రహదారి పరిస్థితిని పరిశీలించిన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, "రైతులు పండించిన పంటలను మార్కెట్‌కు తరలించేందుకు, నిత్యజీవిత అవసరాలకు కూడా ఈ మార్గం అత్యవసరం. కానీ దుస్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు," అని తెలిపారు. ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమై, భౌతికంగా ఒక్క రహదారిని కూడా సరిచేయలేదని ఆయన విమర్శించారు. వందలాది మంది రైతులు ట్రాక్టర్లు, వరి కోత మిషన్లు వినియోగించే ఈ మార్గం పూర్తిగా దిగబడిపోయిందని, రాకపోకలు కష్టసాధ్యమయ్యాయని పేర్కొన్నారు. వెంటనే నిధులు మంజూరు చేసి రహదారి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే ఉపాధి హామీ నిధుల ద్వారా అయినా నిర్మాణం చేపట్టాలని సూచించారు. సమస్యను విస్మరిస్తే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ కార్యదర్శి నలుపురాజు సైదులు, సభ్యులు కొండా వెంకన్న, కట్ట అంజయ్య, మానుపాటి ఎల్లయ్య, దర్శనం రాములు, మారగోని శేఖర్, నలబోతు సాంబయ్య, ముక్కామల పెద్దులు, నలబోతు నాగరాజు, మారగోని అంజయ్య, ఉపనవుతల వెంకులు, మైలపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా చేయలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు రాజ్యం అని చెప్పుకోవడం సిగ్గుచేటు



**నల్లగొండ,ఆగస్టు 20 (నీలగిరి ఎక్ ప్రెస్ ):**
జిల్లాలో రైతాంగానికి అవసరమైన యూరియాను సరిపడా అందించలేని దుస్థితి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాన్ని బహిర్గతం చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. ఈరోజు నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామంలో రైతులు రాత్రి నుంచే పాసుబుక్కులు, ఆధార్ కార్డులతో లైన్లు కట్టే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కొరత ఉండదని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నేడు భిన్న పరిస్థితిని సృష్టించిందని విమర్శించారు. ప్రభుత్వం వద్ద సాగు వివరాలు, రైతుల గణాంకాలు అన్నీ ఉన్నప్పటికీ రైతులకు అందుబాటులో ఎరువులు ఇవ్వకపోవడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. రైతుల సమస్యలను అర్థం చేసుకునే కనీస అవగాహన కేంద్ర ప్రభుత్వానికి లేదని ఆయన మండిపడ్డారు. వెంటనే యూరియా సరఫరా చేసి రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు నరవరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండా వెంకన్న, మానుపాటి ఎల్లయ్య తదితర రైతులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు.

# పుట్ట మధు వ్యాఖ్యలపై మంథని

## కాంగ్రెస్ నేతల ఖండన

బ్యారేజ్ నీటి విడుదలపై విమర్శలు అజ్ఞానపు ప్రతిబింబం-నాయకులు




**మంథని, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిరిపురం బ్యారేజ్ నీటి విడుదలపై బీజేపీ నేత పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను మంథని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. భారీ వర్షాల వల్ల వరద నీరు చేరిన నేపథ్యంలో అధికారులు నీటిని విడుదల చేయడం సహజమని, దీనిపై విమర్శలు చేయడం అజ్ఞానానికి నిదర్శనమన్నారు. గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసులో సీబీఐ విచారణలో పుట్ట మధు పాత్ర బట్టబయలవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం బ్యారేజీల వల్ల రైతులకు నష్టం కలిగించిందని, ఇసుక దోపిడీతో పాలన సాగించిందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం జేఎన్టీయూ, పాలిటెక్నిక్, ఐటీఐ వంటి విద్యా సంస్థలు తీసుకురావడంపై శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు, విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి


ఙిఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.



**దేవరకొండ,ఆగస్టు 20. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా గుడిపల్లి మండలంలోని భీమనపల్లి, కోదండపురం గ్రామాలలో బుధవారం నాడు ఎమ్మెల్యే బాలు నాయక్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులకు సంబంధించిన పత్రాలను లబ్ధిదారులను పత్రాలు అందజేశారు,స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో శంకుస్థాపన చశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో ఎవరైనా అనర్హులు ఉన్నారా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అధికారులు, నాయకులు ఎంతటి వారైనా ప్రజల నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రజాపాలనలో ప్రజలందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం విభిన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో దేవరకొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని, ఆవిధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు,అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

సద్భావన దినంగా జరుపుకున్న కాంగ్రెస్ నేతలు



**కల్వకుర్తి,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకుడు బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, "రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ యువత సాధికారత, సాంకేతిక అభివృద్ధికి కృషి చేస్తాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మల్లేపల్లి జగన్, జిల్లెల్ల రాములు, వాస శేఖర్, భాస్కర్ రెడ్డి, బాలరాజు, రెహానా బేగం, సంతు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

ఆధునిక భారత పునాది రాజీవ్ గాంధీ -జిల్లా గ్రంథాలయ చైర్మన్



**అచ్చంపేట,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు రఘురాం నేతృత్వంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ మాట్లాడుతూ, "రాజీవ్ గాంధీ ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారు. ఆయన కలలే నేటి డిజిటల్ భారత్‌కు బలమైన ఆధారం," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, మాజీ కౌన్సిలర్ ఆకుల లావణ్య, వెంకటేష్, కపిలవాయి శేఖర్, కాంగ్రెస్ సీనియర్ నేతలు మొయిజ్, ఖాజా, ఖదీర్, లాలు యాదవ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి బ్యాటరీ సైకిల్ అందజేత



**ధర్మారం, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సాయంపేట గ్రామానికి చెందిన వికలాంగుడు సిలువేరి సత్తయ్యకు బ్యాటరీ సైకిల్ అవసరం ఉందని తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంటనే స్పందించి జిల్లా అధికారులతో చర్చించి సైకిల్ మంజూరు చేశారు. బుధవారం రోజున సత్తయ్యకు బ్యాటరీ సైకిల్ అందజేయడంతో ఆయన కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా కొరతపై రైతుల ఆందోళన

**తిప్పర్తిలో వందలాది మంది రైతులు క్యూ లైన్లలో**



**తిప్పర్తి, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తిప్పర్తి వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో యూరియా పంపిణీలో కొరత ఏర్పడడంతో వందలాది మంది రైతులు తెల్లవారుజామున నుంచే క్యూ లైన్లలో నిలబడుతున్నారు. పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలకు యూరియా అవసరం ఉన్న సమయంలో సరిపడా నిల్వలు లేకపోవడం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. మండలానికి 2330 మెట్రిక్ టన్నుల అవసరం ఉండగా, ఇప్పటివరకు 1500 టన్నుల మాత్రమే వచ్చినట్లు అధికారులు తెలిపారు. సెలవుల కారణంగా సరఫరా నిలిచిపోయిందని పేర్కొన్నారు. తక్షణమే అవసరమైన యూరియాను అందించాలని రైతు సంఘం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్యం బిక్షం, జంజరాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా కేంద్రంలో కళాభారతి భవన్ వెంటనే నిర్మించాలి

**అంజన్న వర్ధంతి సభలో వక్తల పిలుపు**

**నల్లగొండ, ఆగస్టు 20 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ జిల్లా కేంద్రంలో కళాకారులకు వేదిక లేకపోవడం బాధాకరమని, కళా ప్రదర్శనలు ఇవ్వడానికి స్థలం కల్పించేందుకు పెద్దగడియారం సెంటర్ వద్ద కళాభారతి భవన్ ను ప్రభుత్వం వెంటనే నిర్మించాలని వక్తలు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా ప్రజానాట్యమండలి మాజీ జిల్లా నాయకులు పాలడుగు నాగార్జున, జిల్లా కార్యదర్శి కుమ్మర్ శంకర్ మాట్లాడుతూ – "జిల్లాలో అక్షర కళాయాత్ర ద్వారా వేల మందికి చదువు నేర్పించి, అనేక కళాకారులను తీర్చిదిద్దిన ఘనత కారుపోతుల అంజన్నకే చెందుతుంది" అన్నారు. నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించిన కారుపోతుల అంజన్న 30వ వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ అంజన్న కళ, కళ కోసం కాకుండా ప్రజల కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని అంకితం చేశారని,ప్రజానాట్యమండలి పల్లెల్లో గజ్జగట్టి డప్పు కొట్టి, గొంగడి వేసి రూతలు ఇచ్చిన చరిత్రను సృష్టించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం కొందరికి మాత్రమే కళాకారుల పెన్షన్ ఇస్తూ, అర్హత ఉన్న అనేక మందిని విస్మరిస్తోందని విమర్శించారు. ప్రజల కోసం చైతన్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులందరికీ వేతనం, పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే మద్యం, మత్తు పానీయాలు, అసాంఘిక కార్యకలాపాలకు వ్యతిరేకంగా యువతను చైతన్యం చేస్తున్నది ప్రజానాట్యమండలే అని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్య, వైద్యం, ఉపాధి కోసం కళల ద్వారా పోరాటం కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, పరిపూర్ణాచారి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రసాదు, కొండ వెంకన్న, నలపరాజు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి**



**తిప్పర్తి, ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనని స్మరించుకుంటూ తిప్పర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్. డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి తో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి అని అన్నారు దేశ సమగ్రతను కాపాడే క్రమంలో ఆయన ప్రాణాలు అర్పించారని భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో పోటీపడేలా తీర్చిదిద్దిన మహానేత రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. అలాగే దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ప్రాణాలర్పించారు. పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను జోడించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారని అన్నారు 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్తుని నిర్ణయించే అవకాశం కల్పించారు స్థానిక సంస్థలో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అన్నారు. టెలికం రంగంతో దేశంలో విప్లమాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఆ కలలని సహకారం కావాలంటే దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలని రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీని ప్రధానిగా చేసే వరకు విశ్రమించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండా సత్యనారాయణ. తిప్పర్తి మాజీ ఎంపీటీసీ కిన్నెర అంజి. నలపరాజు శ్రీనివాస్. వాడాల జానయ్య వనపర్తి శ్రీరాములు వంటపాక సైదులు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆమనగల్లు జూనియర్ కళాశాల భవనాన్ని పూర్తి చేయాలి

**-ఎస్ఎఫ్ఐ**
**-శ్రీశైలం రహదారిపై రాస్తారోకో**




**ఆమనగల్లు,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ అమనగల్లు కమిటీ ఆధ్వర్యంలో శ్రీశైలం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. 24 ఏండ్లుగా స్వంత భవనం కలగానే మిగిలిపోయిందని, విద్యార్థులు చెట్ల కింద చదువుకోవాల్సిన దుస్థితి కొనసాగుతోందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి కార్యదర్శి బి. శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. 18 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. స్పందన లేకపోతే విద్యార్థులను కలుపుకొని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ శంకర్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కుర్మిద్ద శివ, శివ వంశీ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సీపీఎం పోరాటం

**తడకమళ్ళ, తక్కెళ్ళపాడులో మినీ పీహెచ్సీల పరిశీలన**



**మిర్యాలగూడ, ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గ్రామీణ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలంటే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సీపీఎం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల అధ్యయన పోరు యాత్రలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ళ, తక్కెళ్ళపాడు గ్రామాల్లో అసంపూర్ణంగా ఉన్న మినీ పీహెచ్సీ క్లస్టర్ సెంటర్లను సీపీఎం నేతలు పరిశీలించారు. భవనాలు పూర్తికాకుండా నిర్మాణ దశలోనే నిలిచిపోయాయని, అధికారులు తక్షణమే స్పందించి పనులు పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల కమిటీ సభ్యులు చౌగాని వెంకన్న, శాఖ కార్యదర్శి గుండు నాగయ్య ప్రభుత్వాన్ని కోరారు.

# కవ్వంపల్లి ఇంట విషాదం

**రెండో అన్న రాజేశం మృతి, ప్రముఖుల నివాళి**



**కరీంనగర్,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. ఆయన రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం (67) బుధవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. అనారోగ్యంతో బాధపడుతున్న రాజేశం హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నా పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌కు తరలించగా, ఇంటికి చేరిన కొద్దిసేపటికే మృతి చెందారు. మృతదేహానికి వాల్మీకి నగర్ నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర అంగడి బజార్, గాంధీ రోడ్ మీదుగా కిసాన్ నగర్ శ్మశాన వాటికకు చేరింది. క్రైస్తవ సంప్రదాయం ప్రకారం ఖననం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్డీవో మహేశ్వర్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నేతలు, అధికారులు, కార్యకర్తలు రాజేశం భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.


# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఆమనగల్లు, ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని అచ్చంపేట చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను నేతలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, మాజీ మండల అధ్యక్షుడు రాములు, బ్లాక్ ఉపాధ్యక్షులు ఖలీల్, మైనారిటీ నాయకులు ఖాదర్, అలీం, జిల్లా నాయకులు మల్లయ్య, మల్లేష్, సుదర్శన్, శ్రీశైలం, శేఖర్ గౌడ్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, యువత నేతలు కృష్ణ, సాయిలు, హరిలాల్, శ్రీపాల్, దేవరశెట్టి మహేష్, రఫీ, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభ ప్రోక్షణ

**పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు నర్సిరెడ్డి**



**షాద్‌నగర్,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జానంపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభ ప్రోక్షణ మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మహోత్సవాలు మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు నర్సి రెడ్డి, అందే బాబయ్య, వంకాయల నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కానుగ అనంతయ్య, చింటూ ప్రతాపరెడ్డి, వెంకటరామిరెడ్డి, ఒగ్గు కిషోర్, జయంత్ రెడ్డి, పాతూరి వెంకట రావు, సాయి ఈశ్వర్, నందిగామ శ్రీనివాస్, భాస్కర్ గౌడ్, మోహన్ రెడ్డి, దినేష్ సాగర్, పాండు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం


**– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**ఫరూఖ్‌నగర్,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఫరూఖ్‌నగర్ క్రాస్ రోడ్ వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన కుటుంబం దేశ ప్రజల సేవకే అంకితమై ఉంది. ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి అభివృద్ధికి బాటలు వేసారు," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, రఘు నాయక్, శ్రీనివాస్ యాదవ్, మోహన్ ముదిరాజ్, బాబా అలీ, బాలరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీను నాయక్, సురేష్ రెడ్డి, వీరశం, నీరటి వాసు, జగదీశ్, సీతారాం, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, బచ్చలి నరేష్, తుపాకుల శేఖర్, మసూద్ ఖాన్, షఫీద్దీన్, సాయి కిరణ్, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో స్వీట్ షాపులపై ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

**అపరిశుభ్రత, అధిక కలర్స్, నాణ్యత లోపాలపై చర్యలు**





**కరీంనగర్, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణంలోని అనిల్ స్వీట్స్, ఆనంద్ స్వీట్స్, మహారాజా స్వీట్స్ షాపుల్లో బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ ఖలీల్, ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అంకిత్ రెడ్డి పాల్గొన్న ఈ తనిఖీల్లో కిచెన్ ప్రాంతాల్లో అపరిశుభ్రత, డ్రైనేజ్ సమస్యలు, పాలలో ఈగలు, అధిక ఆర్టిఫిషియల్ కలర్స్ వాడకం, భద్రపరచిన స్వీట్స్‌పై బల్లుల మలం వంటి లోపాలు గుర్తించారు. ఆనంద్ స్వీట్స్‌లో 20 లీటర్ పాలు, మహారాజా స్వీట్స్‌లో 10 కిలోల బాదుషా, 3 కిలోల ఖారాను పారవేశారు. శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు.

# పెద్దమ్మ తల్లి అనుగ్రహం అందరికీ కలగాలి


**కంకణాల వెంకట్ రెడ్డి**



**చింతపల్లి,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గొల్లపల్లి గ్రామంలో జరిగిన పెద్దమ్మ తల్లి పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రజలు సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలి," అని పేర్కొన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష

**ఎలిగేడులో అధికారులతో ఎంపీడీవో భాస్కర్ రావు సమావేశం**



**ఎలిగేడు,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఈనెల 22న చేపట్టబోయే ఉపాధి హామీ పనుల జాతరను పురస్కరించుకుని మంగళవారం ఎంపీడీవో భాస్కర్ రావు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పశువుల పాకలు, గొర్రెల పాకలు, కోళ్ల ఫారాలు, సేంద్రియ ఎరువుల తయారీ, గుంతల ఏర్పాటు, చెక్‌డ్యాం, పండ్ల తోటల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ లైట్లు వంటి అంశాలపై చర్చించారు. 2025 -26 సంవత్సరానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని అధికారులను ఎంపీడీవో ఆదేశించారు. సమావేశంలో ఈజీఎస్ ఏపీవో సదానందం, ఏపీఎం గీత, టీఏ రంజిత్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, సెర్ఫ్ వీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా ముప్పులపై అవగాహన

**వాగ్దేవి హైస్కూల్లో షీ టీం సదస్సు**




**మిర్యాలగూడ,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ముప్పులపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు బుధవారం శ్రీ వాగ్దేవి హైస్కూల్‌లో షీ టీం ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ కరుణాకర్, ఎస్సై వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్ విద్యార్థులకు వివిధ అంశాలపై వివరించారు. షీ టీం పని చేసే విధానం, మహిళలు, యువతులు ఎదుర్కొంటున్న సమస్యలు, 100 నంబర్ ద్వారా సహాయం పొందే విధానం, ఆన్లైన్ మోసాలు, డ్రగ్స్, మైనర్ల డ్రైవింగ్ వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. యువత మంచి మార్గంలో నడవాలన్న సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో రవీందర్, బీసీ జేఏసీ నాయకుడు చేగొండి మురళీ యాదవ్, స్కూల్ డైరెక్టర్ సోమగాని శ్రీనివాస్, ప్రిన్సిపల్ భవ్య, అధ్యాపక బృందం, వాజిద్, పద్మ, వాణి, వెంకటరమణ, సరస్వతి, వసంత తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు కోసం మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న ఇందిరా పార్క్ ధర్నాకు హాజరుకావాలి-నాగేశ్వరరావు**



**హుస్నాబాద్, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అక్కన్నపేట మండల పీఆర్‌టీయూ టీఎస్ అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జడ్పీ హై స్కూల్ కట్కూర్‌లో సెప్టెంబర్ 1న జరగనున్న సీపీఎస్ రద్దు పెన్షన్ విద్రోహ మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ రద్దు కోసం హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గూగుల్ వద్దు మల్లేశం, మహిళా ఉపాధ్యక్షురాలు ఇంజపురి వసంత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఐటీ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

**-కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**-ఆరుట్ల, నోముల గ్రామాల్లో ఘనంగా జయంతి వేడుకలు**





**మంచాల,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకుని మంచాల మండలంలోని ఆరుట్ల, నోముల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆధునిక భారత రూపకల్పనకు రాజీవ్ గాంధీ విశేషంగా కృషి చేశారు. ఐటీ విప్లవానికి నాంది పలికిన నేత ఆయన. మహిళలకు 33 శాతం రిజర్వేషన్, యువతకు 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి సంస్కరణలు ఆయన హయాంలోనే జరిగాయి," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, వల్లూరి ముత్యమయ్య, పల్లాటి జయానందం, గుడిమల్ల చంద్రయ్య, పాశం వెంకటేష్, జైపాల్ రెడ్డి, బుట్టి కృష్ణ, తలారి కృష్ణ, మేగవత్ లక్ష్మా, తవిటి యాదగిరి, ఆర్ల శ్రీకాంత్, దాసరమోని అశోక్, మాధరమోని హరీష్, మంకు ప్రవీణ్, ఎండి అశ్రఫ్, ప్రశాంత్, రవి, కావలి కుమార్, సుంకరి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**-యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళి**



**కందుకూరు,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చౌడపు వెంకటేష్ గౌడ్ నేతృత్వంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి బొక్క జంగారెడ్డి, మండల కో-ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, మాజీ ఉపసర్పంచ్ గుండ్ర సుధాకర్ రెడ్డి, సయ్యద్ అజీజ్, మోటై రమేష్, బుక్క పాండురంగారెడ్డి, ఎడ్ల కృష్ణ, బొక్క సంజీవరెడ్డి, గాదె కుమార్, శ్రీనివాస్ గౌడ్, ఫయాజ్, నిరంజన్, నవీన్ కుమార్, చందం శ్రీకాంత్, సంతోష్, వెంకటరమణ, మహేందర్, రాజశేఖర్ రెడ్డి, వరికుప్పల శివ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులతో పర్యావరణాన్ని కాపాడుకుందాం

**- కేఎల్ఆర్**



**మహేశ్వరం,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులను ప్రతిష్టించి, చెరువులకు పునర్జీవం పోసేలా నిమజ్జనం చేయాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రంగు రంగుల ప్లాస్టర్ విగ్రహాల వల్ల చెరువులు కలుషితమవుతున్నాయని, ప్రకృతిని పరిరక్షించాలంటే మట్టి వినాయక విగ్రహాలే సరైన మార్గమని పేర్కొన్నారు. "ప్రకృతిని నువ్వు కాపాడితే, అది నిన్ను విలయం నుంచి కాపాడుతుంది," అని కేఎల్ఆర్ అన్నారు. లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గురుకుల విద్యార్థులకు నైపుణ్య శిక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా విద్యుత్ తీగలు, గుంతలు వంటి ప్రమాదాలను పసిగట్టి భక్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. స్వామి ఊరేగింపుల్లో భద్రతా చర్యలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళి

**షాపూర్‌నగర్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్**



**షాపూర్‌నగర్,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, "యువత భవిష్యత్తే దేశ భవిష్యత్తు. సాంకేతిక, విద్య, వైద్య రంగాల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు రాజీవ్ గాంధీ. అణగారిన బతుకుల్లో వెలుగు నింపిన ఆధునిక భారత నిర్మాత ఆయన," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ త్రీ కే రన్

**కొత్తపేట నుంచి ఇండోర్ స్టేడియం వరకు 3 కిలోమీటర్ల పరుగు**





**ఎల్బీనగర్,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఖేల్ ఉత్సవ త్రీ కే రన్ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. కొత్తపేట అచా చౌరస్తా నుంచి ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియం వరకు 3 కిలోమీటర్ల రన్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ యువత డ్రగ్స్, మద్యపానానికి దూరంగా ఉండాలి. స్కూలు తర్వాత గ్రౌండ్లకు వెళ్లి క్రీడల్లో పాల్గొనాలి. ఆరోగ్యవంతమైన సమాజం కోసం క్రీడలు కీలకం," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ మధు యాష్కీ గౌడ్, రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్ జిల్లా అబ్జర్వర్ శివసేన రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, కాంగ్రెస్ నేతలు, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, మహిళా, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నడి బజార్లోకి గుంజిన బీజేపీ, కాంగ్రెస్

**-బీఆర్ఎస్ వైఫల్యం పై విమర్శలు**


**-యూరియా కొరతపై బీఎస్పీ నేత పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆగ్రహం**



**హుస్నాబాద్,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రైతులకు అవసరమైన యూరియా, డీఏపి ఎరువుల కొరతను కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా సృష్టిస్తోందని, రాష్ట్రంలో బీజేపీ,కాంగ్రెస్ రాజకీయాల వల్ల రైతులు నడి బజార్లో చెప్పులు వేసుకుని, అన్నం తినకుండా లైన్లలో నిలబడే పరిస్థితి ఏర్పడిందని బీఎస్పీ రాష్ట్ర ఇన్‌చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కేంద్ర ప్రభుత్వం యూరియా సబ్సిడీ తగ్గించిందని ఆరోపించారు. నానో యూరియా, డీఏపి వల్ల అధిక దిగుబడి వస్తుందని శాస్త్రీయంగా నిరూపణలేదని పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి ప్రధానమంత్రితో రైతుల సమస్యలపై మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసిన నేపథ్యంలో సిద్దిపేట జిల్లాలో ఐదు లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న సాగు జరుగుతుందని అధికారులు చెబుతున్నా, ఎరువుల కొరత రైతులను తీవ్రంగా ఇబ్బందులలోకి నెట్టిందన్నారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంగా వ్యవహరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో రైతులు దొంతర వేని సది, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతుల సమస్యలపై త్వరలో నివేదిక

## -రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్రంలోని గిరిజన ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సాగు సమస్యలపై రైతు కమిషన్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం జరిగింది. కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు భూమి సునీల్, రాములు నాయక్, గోపాల్ రెడ్డి, భవాని రెడ్డి, చెవిటి వెంకన్న, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ఫారెస్ట్ డీసీఎఫ్ రాజారమణ రెడ్డి, సీసీఎల్ఏ, ఐటీడీఏ, ట్రైబల్ వెల్ఫేర్, వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లు, గిరిజన రైతులు పాల్గొన్నారు. ఆదివాసీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. హక్కు పత్రాలు ఉన్నా బ్యాంకులు రుణాలు మంజూరు చేయకపోవడం, సాగు భూముల్లో బోర్లు, విద్యుత్ సౌకర్యాల లేకపోవడం, పంట అమ్మకానికి మార్కెట్ సౌకర్యం లేకపోవడం వంటి అంశాలు రైతులు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2.6 లక్షల గిరిజన రైతులకు పోడు పట్టాలు ఉన్నా, రుణాల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కమిషన్ దృష్టికి వచ్చింది. ఫారెస్టు, రెవెన్యూ సరిహద్దుల్లో గెట్టు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, కొన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రిలిమినరీ నోటిఫికేషన్ వచ్చినా, ఫైనల్ నోటిఫికేషన్ ఆలస్యం కావడంతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అధికారులు తెలిపారు. సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యలు పరిష్కరించవచ్చని కమిషన్ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఆర్ఓఎఫ్ఆర్ రికార్డులను రెవెన్యూ రికార్డులతో అనుసంధానం చేయడం, భూ భారతి చట్టాన్ని గిరిజన ప్రాంతాల్లో అమలు చేయడం, అటవీ హక్కుల ఆధారంగా బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం, ఫారెస్టు సెటిల్మెంట్ ప్రక్రియను వేగవంతం చేయడం, గెట్టు సమస్యలున్న ప్రాంతాల్లో రీసర్వే చేపట్టడం వంటి సూచనలు అధికారుల నుంచి వచ్చాయి. ఈ సూచనలన్నింటిని పరిగణనలోకి తీసుకుని, త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి తెలిపారు. గిరిజన రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

# మహేశ్వరంలో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహణ

## ముఖ్య అతిథిగా ఎంపీడీఓ శైలజా రెడ్డి



**మహేశ్వరం,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలో..కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో బుధవారం “ఉల్లాస్” ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి కోర్సు సమన్వయకర్త మరియు మండల విద్యాధికారి శ్రీ కస్నా నాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఎంపీడీఓ శైలజా రెడ్డి , మండల సహాయక ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపిఎం) సంతోష్, హాజరయ్యారు. సమావేశంలో ఉపాధ్యాయులు, వివో ఏ లు పాల్గొన్నారు. వయోజన విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ అక్షరాస్యత సమాజ అభివృద్ధికి పునాది అని, వయోజన విద్య ద్వారా ఆర్థిక-సామాజిక స్థితిగతులు మెరుగుపడతాయని వివరించారు. “ఉల్లాస్” కార్యక్రమం పెద్దల్లో విద్యపై ఆసక్తి పెంచి, వారిని సజాగ్రత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఎంపీడీఓ శైలజా రెడ్డి మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల్లో వయోజన విద్యను ప్రోత్సహించడం ద్వారా సాక్షర సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే, అక్షరాస్యత ప్రతి కుటుంబం అభివృద్ధికి దారి చూపే కాంతి అని అన్నారు.కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ వివిల్ ఆనంద్ కుమార్, మరియు పి మహేష్, శిక్షణా సదస్సును నిర్వహించారు. చివరగా పాల్గొన్న ఉపాధ్యాయులు, సిబ్బంది తమ అనుభవాలను పంచుకోగా,విద్యా శాఖ అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

## బీసీ యువజన సంఘం




**కరీంనగర్, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా సచివాలయం ఎదుట విద్యార్థులు భారీ ధర్నా నిర్వహించారు. జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, మూడు సంవత్సరాలుగా 105 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, కాలేజీలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని పేర్కొన్నారు. బకాయిలు విడుదల చేయకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాలను ముట్టడిస్తామని విద్యార్థి సంఘం నేతలు హెచ్చరించారు. కార్యక్రమంలో నితిన్, లింగంపల్లి శ్రీనివాస్, కాటా వేణుగోపాల్, పయ్యావుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నా చివరి శ్వాస వరకు జనం కోసమే

## -దశరథ్ నాయక్

### కడ్తాల్‌లో జన్మదిన వేడుకలు ఘనంగా





**కడ్తాల్, ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మాజీ జెడ్పిటిసి, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగాయి. అభిమానులు, కార్యకర్తల మధ్య భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. శాలువాలు, పూలమాలలు, బాణసంచాలతో నాయకుడిపై తమ అభిమానాన్ని చాటారు. “కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజా సేవే నా లక్ష్యం” అని నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌ను మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు రాంపాల్ నాయక్‌తో కలిసి దశరథ్ నాయక్ కలిశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవారిలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం, మాజీ వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ధర్మారంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## లబ్ధిదారులకు రూ.64.66 లక్షల చెక్కులు అందజేత



**ధర్మారం, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లబ్ధిదారులకు రూ.41.63 లక్షల విలువైన 121 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రూ.23.02 లక్షల విలువైన 23 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలకు రేషన్ కార్డులు, ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య సహాయం, రైతులకు బంధు, రుణ మాఫీ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**బాచుపల్లి,ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన ఘనత రాజీవ్ గాంధీదే. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన నాయకుడు ఆయన. బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు చేసిన కృషి చిరస్మరణీయం,” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఐఎన్టియుసి నేతలు నర్సింగ్ రావు, మల్లికార్జున్, శామీర్పేట్ ప్రకాష్, ఎండి ఉస్మాన్, షఫీ, దుడ్డు రాహుల్, శైలజ, చంద్రకల తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల భాషపై ఆసక్తి పెంపొందించేందుకు రైటింగ్ పోటీ



**కరీంనగర్ రూరల్, ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జిల్లా కలెక్టర్, విద్యాధికారుల ఆదేశాల మేరకు టెడ్ ఎడ్ ప్రోగ్రాం కింద ఆంగ్ల భాషపై ఆసక్తి పెంచేందుకు పాఠశాల స్థాయిలో ఇంగ్లీష్ రైటింగ్ పోటీ నిర్వహించారు. ఉత్తమంగా ప్రదర్శించిన ముగ్గురు విద్యార్థులు మండల స్థాయి పోటీలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కె. రవీందర్ ముగ్గంపూర్ పాఠశాలను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించారు. “ఆంగ్ల భాష అంతర్జాతీయ భాష. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి,” అని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు, పండితులకు అభినందనలు తెలిపారు.

# ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి -తపస్

## కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు డిమాండ్




**కరీంనగర్, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తపస్ సభ్యత్వ అభియాన్‌లో భాగంగా హుజురాబాద్ మండలంలోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన కరీంనగర్ జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోర్టు కేసులు పరిష్కరించి వెంటనే పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పిఆర్సీ అమలు, పెండింగ్ డీఏల విడుదల, మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయులకు వేతనాలు, టైమ్ స్కేల్ అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా, మండల తపస్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కమాన్‌పూర్‌లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**కరీంనగర్, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకుని కమాన్‌పూర్ బస్ స్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఎస్.ఎస్. సయ్యద్ అన్వర్, ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి నేతృత్వంలో పూలమాల వేసి, కేక్ కట్ చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**-ఆగస్టు 23న హైదరాబాద్ లో మహాధర్నా....**
**-గోడపత్రికను విడుదల చేసిన యుయస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు చకినాల అనిల్ కుమార్...**



**హైదరాబాద్, ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నా చౌక్ లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు యుయస్పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రకటించారు . సోమవారం నాడు మీడియా సమావేశంలో యుయస్‌పిసి స్టీరింగ్ కమిటి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. మేనిఫెస్టోలో పొందుపరచిన ఎన్నికల హామీలను అమలు పరచడం లేదు. నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలన్నారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, డిఎడ్, బిఎడ్ అర్హతలున్నప్రతి యస్‌జిటికి పియస్‌హెచ్‌యం ప్రమోషన్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ, ఎయిడెడ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అనేక మార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికి మంత్రులు, ఆఫీసర్ల కమిటీలు వేసినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత నెలలో దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని యుయస్‌పిసి నిర్ణయించిందన్నారు.

జులై 23, 24, 25 తేదీలలో మండల తహసీల్దార్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మెమోరాండాలు సమర్పించామని, రెండవ దశలో ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రాలు అందజేశామని అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. అనివార్యంగా ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో

స్టీరింగ్ కమిటీ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఓడిస్తే ఎందుకు మాట్లాడుతారు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి ప్రభాకర్ టిఎస్పిటిఏ జిల్లా అధ్యక్షులు దుబాసి నరేందర్, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ విజయరామరాజు, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వాసు నరేందర్, నీరడి నారాయణ, శ్రీకాంత్, శ్యాం కుమార్ పాల్గొన్నారు.

# ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత రాజీవ్ గాంధీ

**జిల్లెల చిన్నారెడ్డి**





**వనపర్తి, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణ ప్రధాన కోడలిలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై, రాజీవ్ గాంధీ విగ్రహానికి గజమాల వేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ, 1984%-1989 మధ్యకాలంలో ప్రధాని రాజీవ్ గాంధీ భారతదేశానికి ఆధునికీకరణ దిశగా మార్గనిర్దేశం చేసిన మహానేత అని తెలిపారు. ఆయన హయాంలో గ్రామపంచాయతీలకు హక్కులు కల్పించి పల్లె పాలనలో ప్రజలకు ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించారని, గ్రామీణాభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. పేదరిక నిర్మూలన, గ్రామీణ ఉపాధి, నవోదయ విద్యాలయాల స్థాపన, మహిళల శిక్షణ, బాలల పోషణ వంటి అనేక పథకాల ద్వారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని గుర్తుచేశారు. అదేవిధంగా దేశంలో కంప్యూటర్ వినియోగాన్ని ప్రభుత్వ రంగంలో ప్రవేశపెట్టి టెలికాం, బ్యాంకింగ్, విద్యారంగాల్లో ఆధునిక విప్లవానికి బీజం వేశారని అన్నారు. 73వ రాజ్యాంగ సవరణకు పునాది వేసినది రాజీవ్ గాంధీ పాలనా కాలమేనని, గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసినదీ ఆయనదేనని చెప్పారు. రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన పథకాలు దేశానికి ఉపాధి, విద్య, సాంకేతికత రంగాల్లో కొత్త దారులు చూపాయని, ఆయనను "ఇండియా టెక్నాలజీ విప్లవ పితామహుడు"గా గుర్తిస్తారని చిన్నారెడ్డి గారు పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన ఆశయాలను కొనసాగించి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడం తమ బాధ్యతగా భావించాలన్నారు.

**తరువాత వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.**

ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, రాష్ట్ర మైనార్టీ నాయకులు కమర్ మియా, జిల్లా ప్లీడర్ కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, మండల అధ్యక్షుడు నారాయణ, పెద్దమందడి మండల అధ్యక్షుడు సి. పెంటన్న యాదవ్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు రోహిత్, ఎఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, యూత్ కాంగ్రెస్ నాయకులు రాగి అక్షయ్, ఇర్ఫాన్, ఇతర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసీలపై హత్యాకాండ ఆపాలి

**-మల్లన్న, దుర్గం నగేష్**
**-ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్**



**రామగుండం, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండను తక్షణమే ఆపాలని, ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో ఆదివాసి హక్కులు-కగార్ హత్యాకాండపై పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. 17 నెలల్లో 540 మంది ఎన్‌కౌంటర్ల పేరిట హత్యకు గురయ్యారని, ఖనిజ వనరుల కోసం కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఆగస్టు 24న హనుమకొండ అంబేద్కర్ భవనంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని మేధావులు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు, సమతా సైనిక దళ్ నాయకులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై బీఆర్ఎస్ నేత హరిప్రసాద్ మండిపాటు

**రైతులను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**



**కరీంనగర్, ఆగస్టు 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్రంలో యూరియా కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ విమర్శించారు. పది సంవత్సరాల తర్వాత మళ్లీ రైతులు చెప్పులు లైన్ పెట్టే దుస్థితి ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు రావాల్సిన యూరియా ఇతర రాష్ట్రాలకు తరలిపోతుండగా, ఎంపీలు పార్లమెంట్‌లో మౌనంగా ఉండటం దారుణమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# యాచారంలో రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా

**విగ్రహానికి పూలమాల, ఆసుపత్రిలో పండ్ల పంపిణీ**





**యాచారం, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని యాచారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు మస్కు నరసింహం నేతృత్వంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. "ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ దూరదృష్టి ప్రేరణగా నిలిచింది. సాంకేతిక విప్లవం, పంచాయతీరాజ్ వ్యవస్థ, యువత శక్తీకరణలో ఆయన చూపిన దృక్పథం చిరస్మరణీయం," అని రాచర్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు ప్రజల మధ్యకి వెళ్లి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గులాం అక్బర్, డీసీసీ ప్రతినిధులు వరికుప్పల సుధాకర్, ఉప్పల భాస్కర్, మోటే శ్రీశైలం, వరికుప్పల తిరుమలేష్, పాశం జయప్రకాశ్, దొంతమోని శ్రీకాంత్ గౌడ్, రెడ్డి వెంకట్ రెడ్డి, రాణి భాయ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం




**వనపర్తి ఆగస్టు 20 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్రంలో పెరుగుతున్న ఎరువుల కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం సమయానికి ఎరువులు సరఫరా చేయడంలో విఫలమవుతున్నదని విమర్శించారు. పంటలు నేలలో ఉన్నప్పుడే ఎరువులు అందుబాటులో రాకపోవడం వల్ల రైతు నష్టపోతున్నాడని ఆయన అన్నారు. వ్యవసాయమే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, రైతు బతకలేకపోతే సమాజం ముందుకు సాగదని స్పష్టం చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, రైతు సంఘాల ప్రతినిధులు కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# ఐటీ విప్లవ యోధుడికి ఘన నివాళి

**కరీంనగర్‌లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**



**కరీంనగర్, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ డీసీసీ కార్యాలయం, రాజీవ్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పలువురు నేతలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ చౌక్ వద్ద విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, "ఆర్థిక సంస్కరణల సృష్టికర్త, ఐటీ విప్లవ యోధుడు, 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ. దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమై ఉంటుంది," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ధర్మపురి గోదావరిలో వరద పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి

**అధికారులకు అప్రమత్తంగా ఉండాలని సూచన**



**ధర్మపురి, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గోదావరిలో పెరుగుతున్న వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ధర్మపురి తీరాన్ని పర్యవేక్షించారు. మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించిన మంత్రి, భక్తులు లోపలికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమాచారం అందించాలని అధికారులను మంత్రి కోరారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ సాధన లక్ష్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిజి ఈఏజేఏసి ముఖాముఖి యాత్ర...



**ఖమ్మం, ఆగస్టు 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా టిజిజెఎసి ముఖాముఖి యాత్రలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిజి ఈఏజేఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి, చైర్మన్ గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు ఖమ్మం జిల్లాలలో పర్యటించనున్నారు. పర్యటన షెడ్యూల్ వివరాలు ఈ క్రింది క్రింది విధంగా ఉన్నాయి ఉదయం 9 గంటలకు భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి దర్శనం అనంతర భద్రాద్రి జిల్లా పిఓ, ఐటిడిఏ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం ఎస్ డిసి, ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం ఎస్ డిసి కార్యాలయం, పాల్వంచ ఐడిఓసి భద్రాద్రి ఖమ్మం ఆర్డీవో కార్యాలయం, ఖమ్మం ఇతర కార్యాలయాలు ఖమ్మం జిల్లా లో మధ్యాహ్నం 3 గంటల నుండి ఐడిఓసి ఖమ్మం, ఆర్డీవో కార్యాలయం, ఖమ్మం ఇతర కార్యాలయాల ఉంటుందని టిజిటిఏ భద్రాద్రి కొత్తగూడెం, అధ్యక్షులు కోట రవి కుమార్ విజ్ఞప్తి చేశారు. కావున, ఈ ముఖాముఖి యాత్రను విజయవంతం చేయడానికి అందరూ అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# వాలిడేషన్ బిల్లు రద్దు చేయాలి అని పెన్షనర్ల ధర్నా

**కరీంనగర్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట నిరసన**




**కరీంనగర్, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్ల జాతీయ సమాఖ్య పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ధర్నాలు నిర్వహించారు. కరీంనగర్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట పోస్టల్, RMS పెన్షనర్లు భోజన విరామ సమయంలో ధర్నా చేపట్టారు. పెన్షన్ కోత విధించే వాలిడేషన్ బిల్లును రద్దు చేయాలని, కేంద్ర వేతన కమిషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. వృద్ధులైన పెన్షనర్లపై వ్యతిరేక విధానాలు మానుకోవాలని, గౌరవంగా జీవించే హక్కు కల్పించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పల రామేశం, జిల్లా అధ్యక్షులు మంచికట్ల లక్షిపతి, కార్యదర్శి కొండపాక చంద్ర మోహన్ రావు, యేస్వాడ చంద్రమౌళి, వొద్నాల రాజాప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

**-రూ.4314.88 కోట్ల రుణాల మంజూరు**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లాలో ప్రభుత్వ ఆర్థిక మద్దతు పథకాల అమలులో బ్యాంకర్లు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 2024 నుండి జూన్ 2025 వరకు మొత్తం రూ.4314.88 కోట్ల రుణాలు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఇందులో వ్యవసాయ రంగానికి రూ.1591.41 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రూ.1186.38 కోట్లు, విద్యారుణాలకు రూ.3.38 కోట్లు, గృహ రుణాలకు రూ.57.24 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రూ.258 కోట్లు, ఇతర రంగాలకు రూ.1218.47 కోట్లు మంజూరయ్యాయి. రుణాల లక్ష్య సాధనలో బ్యాంకర్లు, శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు రుణాల పునరుద్ధరణపై అవగాహన కల్పిస్తూ, ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 30.06.2025 వరకు 32.12 శాతం లక్ష్య సాధన జరిగిందని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. రుణాలు పొందిన లబ్ధిదారులు, సంఘాలు సకాలంలో చెల్లింపులు చేయేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి స్వానిధి పథకంలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని, జన సురక్ష బీమా పథకాల్లో ప్రతి గ్రామంలో శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ కార్మికులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, తాత్కాలిక ఉద్యోగులను బీమా పథకాల్లో చేర్చాలని సూచించారు. జీరో బ్యాలెన్స్ ఖాతాలు కలిగిన వారు ఆధార్, పాన్ వివరాలతో రీకేవైసీ పూర్తి చేయాలని సూచించారు. 15 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని, బ్యాంకులు ఖాతాలు ప్రారంభించేందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, ఆర్‌బిఐ అధికారి తాన్య, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, ఎస్‌బిఐ ఏజీఎం వెంకటేష్, టీజీబి ఆర్ఎం బాలనాగు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**నంది చౌరస్తాలో మంత్రి లక్ష్మణ్ కుమార్ నివాళి**



**ధర్మపురి, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ధర్మపురి పట్టణంలోని నంది చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. “సాంకేతిక విప్లవానికి నాంది పలికిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ. ఐటీ, టెలికాం రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపించారు. 18 ఏళ్ల యువతకు ఓటు హక్కు, పంచాయతీలకు నేరుగా నిధుల కేటాయింపు వంటి సంస్కరణలు ఆయన హయాంలోనే జరిగాయి,” అని మంత్రి గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమాన్‌పూర్‌లో రామమందిర నిర్మాణానికి శ్రీకారం

**శిథిలావస్థలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం తొలగింపు**



**కమాన్‌పూర్, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కమాన్‌పూర్ కేంద్రంలో భవ్యమైన రామమందిర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శిథిలావస్థకు చేరుకున్న ఆంజనేయ స్వామి ఆలయాన్ని శ్రీ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి తొలగించారు. ఉదయం ఆరు గంటలకు వరప్రసాద్ ఆచార్యుల చేతుల మీదుగా స్వామివారికి పూజలు నిర్వహించి, విగ్రహాన్ని పక్కకు తరలించారు. ప్రస్తుతం ఉన్న ఆలయాన్ని పూర్తిగా తొలగించి వెనుక భాగంలో కొత్త రామమందిర నిర్మాణం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు సుద్దాల కృష్ణమూర్తి, నాయకులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, జంగపెల్లి అజయ్, దేవనూరు చంద్రమౌళి, చిన్నోజు బ్రహ్మచారి, సంఘం శ్రీనివాస్, మల్లారపు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమైనవి


**భూపాలపల్లిలో ఘనంగా జయంతి వేడుకలు -ఎమ్మెల్యే గండ్ర**



**భూపాలపల్లి, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకుని భూపాలపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, పలువురు నేతలు పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరిపారు. “రాజీవ్ గాంధీ దేశానికి సమాచార, సాంకేతిక రంగాలకు పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడు. 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయసును 21 నుంచి 18కి తగ్గించి యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించారు,” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. టెలికాం, రక్షణ, విద్య, పంచాయతీరాజ్ రంగాల్లో రాజీవ్ గాంధీ చేసిన సంస్కరణలు దేశ అభివృద్ధికి బలమైన పునాది అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**-ఎమ్మెల్యే గండ్ర**
**-కమలాపూర్ చెరువు కట్ట, రోడ్డు ప్రాంతాన్ని పరిశీలన**



**భూపాలపల్లి, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులపై అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. బుధవారం కమలాపూర్ గ్రామంలోని చెరువు కట్ట, మత్తడి పారే రోడ్డు ప్రాంతాన్ని గ్రామ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంజూరునగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్, పీఆర్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కమలాపూర్ సాగునీటి అవసరాల కోసం గొల్లబుద్దారం దేవాదుల ప్రాజెక్టు నుండి పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. పరిసర గ్రామాలైన రాంపూర్, చికెన్‌పల్లి రైతులకు లబ్ధి కలుగుతుందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలని సూచించారు.

## వికసిత భారత్ -2047 పుస్తక ఆవిష్కరణ

**-యువజన పథకాలపై సమాచారం**
**- కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ రూపొందించిన వికసిత భారత్-2047 పుస్తకాన్ని కరీంనగర్ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ఆవిష్కరించారు. మేరా యువభారత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా యువజన అధికారి రాంబాబు, బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్, ఏవో సుధాకర్, అకౌంటెంట్ రవీందర్ పాల్గొన్నారు. ఈ పుస్తకంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యువజన పథకాలు, దరఖాస్తు విధానాలు తదితర వివరాలు పొందుపరిచినట్లు అధికారులు తెలిపారు.

# భూపాలపల్లిలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్

**172 సీట్లతో 6 కోర్సులు - దరఖాస్తులకు 28వ తేదీ గడువు**




**భూపాలపల్లి, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు భూపాలపల్లి ప్రభుత్వ ఐటీఐలో రూ.42.64 కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈ సందర్భంగా మంజూరునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏటీసి గోడ పత్రికను ఆవిష్కరించారు. పదో తరగతి ఉత్తీర్ణుల కోసం 6 కోర్సులు అందుబాటులో ఉండగా, మొత్తం 172 సీట్లు ఉన్నాయి. ఈనెల 28వ తేదీ వరకు వెబ్‌సైట్ ద్వారా రూ.100 రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు.

# హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి




**గంభీరావుపేట, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసినా, కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల తప్పుడు ఆరోపణలు చేస్తోందని బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేశ్ విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, సన్నరకం వరికి ?500 బోనస్, రైతు భరోసా, ఉపాధి హామీ అనుసంధానం, భూమిలేని రైతులకు ?12,000, నాణ్యమైన విద్యుత్ వంటి హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే మాటలకన్నా చర్యలతో చూపించాలని, లేకపోతే క్షమాపణ చెప్పి ప్రభుత్వం రద్దు చేయాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో వాజిత్ హుస్సేన్, మల్లేష్ యాదవ్, కృష్ణ కాంతి యాదవ్, డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 26 ఏళ్ల టీచర్‌పై పెట్రోల్ పోసి నిప్పు అంటించిన 18 ఏళ్ల విద్యార్థి.

## వన్‌సైడ్ ప్రేమించాడు

**భోపాల్ ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మధ్యప్రదేశ్ లో 18 ఏళ్ల విద్యార్థి.. 26 ఏళ్ల టీచర్‌పై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. ఈ ఘటనలో మహిళా టీచర్‌కు గాయాలు అయ్యాయి. నిందితుడిని సూర్యాంశ్ కొచార్‌గా గుర్తించారు. నర్సింగ్‌పూర్ జిల్లాలోని ఎక్సలెన్స్ స్కూల్‌లో అతను గతంలో చదువుకున్నాడు. మహిళ టీచర్ ఇచ్చిన ఫిర్యాదుతో కసి పెంచుకున్న విద్యార్థి ఆమెపై అటాక్ చేసినట్లు తెలుస్తోంది. సోమవారం సాయంత్రం 3.30 నిమిషాలకు ఈ ఘటన జరిగింది. టీచర్ ఇంటికి వెళ్లిన నిందితుడు తనతో పాటు పెట్రోల్ బాటిల్ తీసుకెళ్లాడు. వార్నింగ్ ఇవ్వకుండానే లేడీ టీచర్‌పై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. ఆ తర్వాత అక్కడ



నుంచి పరారీ అయ్యాడు. బాధితురాలికి 15 శాతం వరకు గాయాలు అయినట్లు తెలిసింది. జిల్లా ఆస్పత్రికి ఆమెను తరలించారు. మంట వల్ల గాయాలు తీవ్రంగా ఉన్నట్లు డాక్టర్లు చెప్పారు.నిందిత విద్యార్థి, టీచర్ మధ్య రెండేళ్ల పరిచయం ఉన్నది. అయితే సూర్యాంశ్ వన్‌సైడ్ ప్రేమను పెంచుకున్నాడు. ఆ స్టూడెంట్‌ను కొన్ని నెలల క్రితం స్కూల్ నుంచి తరిమేశారు. ప్రస్తుతం అతను మరో స్కూల్‌లో చదువుతున్నాడు. అయితే స్వాతంత్ర్య దినోత్సవం రోజున టీచర్ ధరించిన దుస్తులపై అభ్యంతరకర కామెంట్ చేశాడు. ఈ అంశంపై టీచర్ ఫిర్యాదు చేసింది. దీంతో పగ పట్టిన అతను పెట్రోల్ దాడికి ప్లాన్ చేశాడు. ఆ విద్యార్థిపై 124ఏ సెక్షన్ కింద కేసు బుక్ చేశారు. బాధితురాలి స్టేట్మెంట్ రికార్డు చేసి మరిన్ని చర్యలు తీసుకోనున్నారు. డొంగర్‌గావ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కళ్యాణ్‌పూర్ గ్రామం నుంచి ఆ విద్యార్థిని అరెస్టు చేశారు.

## పదో తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ

రాజన్న సిరిసిల్లలో 108 సైకిళ్లు అందజేత



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 108 మంది విద్యార్థులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి సైకిళ్లు అందజేశారు. 'ఇది విద్యార్థుల తొలి ఆస్తిగా నిలుస్తుంది. విద్య, వైద్యం అభివృద్ధికి ప్రతి పార్లమెంట్ సభ్యుడు శ్రద్ధ చూపాలి" అని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే మొదటి తరగతి నుంచి ఆరో తరగతి వరకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, వాటర్ బాటిళ్లు, కంపాస్ బాక్స్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో కృష్ణ హరి, హెచ్‌ఎం మధు మాలతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, మండల నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొలంబస్ తెలంగాణ అసోసియేషన్ బోర్డు సభ్యులతో పండిత్ రావు భేటీ

తెలంగాణ అభివృద్ధిపై చర్చ



**కల్వకుర్తి, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండిత్ రావు, అమెరికాలోని లాస్ ఏంజల్స్ నగరంలో కొలంబస్ తెలంగాణ అసోసియేషన్ బోర్డు సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై బోర్డు సభ్యులతో చర్చించారు. రాష్ట్ర ప్రగతికి ప్రవాస తెలంగాణవాసుల సహకారం కీలకమని పండిత్ రావు అభిప్రాయపడ్డారు.

## బీకే లక్ష్మాపూర్‌లో హర్తాలికా తీజ్ ఉత్సవాలు ఘనంగా



**అమ్రాబాద్, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ మండల పరిధిలోని బీకే లక్ష్మాపూర్ గ్రామంలో బుధవారం హర్తాలికా తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని మొక్కలకు పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు ఊరేగింపు నిర్వహించి ఉత్సవాన్ని మరింత వైభవంగా జరిపారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుందా మల్లికార్జున్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్, నాయకులు తిరుమలయ్య, కృష్ణ గౌడ్, మోతిలాల్, బిక్కు, ఖైరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ బోనాల ఉత్సవాలు

మైసమ్మ, ఈదమ్మ, పోచమ్మకు మహిళల భక్తి పూజలు

**వెల్దండ, ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రావణమాసాన్ని పురస్కరించుకుని వెల్దండ మండల కేంద్రంలో మైసమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని పలు గ్రామదేవతలకు




మహిళలు ఉపవాస దీక్షతో నైవేద్యాలు సమర్పించారు. కుప్పగల గ్రామంలో బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈదమ్మ, పోచమ్మ దేవతలకు మహిళలు ఆటపాటలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఎర్ర శీను, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, బీఆర్ఎస్ నాయకులు జంగి ఆనంద్ కుమార్, జంగిలి దేవదాస్, ప్రసాద్, శీను, రామస్వామి, గజిని శీను, గోరేటి రాజు, టైలర్ వెంకటయ్య, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



**న్యూఢిల్లీ - ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఆయనకు ఘనంగా నివాళర్పించారు. ప్రధాని నరేంద్ర మోడీ, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆయనకు నివాళులర్పించారు.కాంగ్రెస్ ఎంపి, రాజీవ్‌గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ తన తండ్రికి నివాళులర్పించారు. 'మీ నుండి కరుణ, ప్రేమ, దేశభక్తి వంటి విలువలను వారసత్వంగా పొందాము. మేమందరం ఈ విలువలను ఎప్పటికీ కాపాడుకుంటాము. వాటిని ఎవ్వరూ విచ్ఛిన్నం చేయలేరు. వాటిని ఎవరూ ఆపలేరు. వీటికై వేసే మా అడుగుల్ని ఆపలేరు' అని ఆమె తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఇక ప్రియాంకగాంధీ ఢిల్లీలోని రాజీవ్‌గాంధీ స్మారక చిహ్నం వీర్ భూమి వద్దకు వెళ్లి నివాళులర్పించారు. ఆమె వెంట తన భర్త రాబర్ట్ వాద్రా, కుమారుడు రైహాన్ వాద్రా కూడా వెళ్లి నివాళులర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడ మల్లికార్జున ఖర్గే, మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరం రాజీవ్‌గాంధీకి నివాళు లర్పించారు. 'రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 'సద్భావన దివాస్'గా జరుపుకుంటుంది. ఈరోజు మనం సద్భావన దివాస్ జరుపుకుంటున్న సందర్భంగా లక్షలాది మందిలో ఆశను ప్రేరేపించి భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీని మనం గుర్తు చేసుకుంటాము. భారతదేశానికి సాధించిన అసంఖ్యాక విజయాలు రాజీవ్ గాంధీ వారసత్వాన్ని ప్రతిబింబించాయి. దేశంలో పరివర్తనాత్మక మార్పులను తీసుకువచ్చాయి. ఆయన జయంతి సందర్భంగా ఆయనకు మా ప్రగాఢ నివాళులు అర్పిస్తున్నాము' అని ఖర్గే ఎక్స్‌లో పోస్టు చేశారు.

## శాంతి ఒప్పందంతో స్వర్గానికి..



**వాషింగ్టన్ - ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రష్యా, ఉక్రెయిన్ మధ్య కుదిరే శాంతి ఒప్పందంతో తాను స్వర్గానికి వెళతానని అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. 'ఫాక్స్ అండ్ ఫ్రెండ్స్' టాక్ షోకు ఆయన మంగళవారం ఫోన్ ఇంటర్వ్యూ ఇస్తూ ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేయడానికి తాను ఎందుకు చర్యలు చేపట్టాల్సి వచ్చిందనే విషయంపై సరికొత్త వివరణ ఇచ్చారు. యుద్ధ నివారణ కోసం రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షులు పుతిన్, జెలెన్‌స్కీ మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తున్నానని చెప్పుకొచ్చారు. 'యుద్ధంలో వారానికి ఏడు వేల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా రక్షించగలిగితే స్వర్గానికి పోతానన్నది నా భావన. దానికోసం ప్రయత్నించాలని అనుకుంటున్నా. నేను సరిగా పనిచేయడం లేదని అంటున్నారు. నిజంగా నేను అట్టడుగు స్థానంలో ఉన్నా. కానీ నేను స్వర్గానికి వెళితే మాత్రం అందుకు ఇది ఓ కారణం అవుతుంది' అని ఫాక్స్ న్యూస్ అతిథుల నవ్వుల మధ్య ట్రంప్ తెలిపారు. దక్షిణాసియా వ్యవహారాల్లో గతంలో జోక్యం చేసుకున్న విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ ప్రస్తుత ప్రయత్నాలను దానితో పోల్చారు. 'భారత్, పాకిస్తాన్ దేశాల్లో అనేక మంది ప్రాణాలను కాపాడానని అనుకుంటున్నా. అక్కడ విమానాలను కూల్చేశారు. నేను అలాగే వదిలేస్తే అణు యుద్ధం జరిగి ఉండేది. నేను వాణిజ్యం ద్వారా పని పూర్తి చేశా' అని చెప్పారు.

## ట్రంప్‌తో భేటీలో డిజైనర్ సూట్‌తో జెలెన్‌స్కీ..

డ్రెస్సింగ్ స్టయిల్‌పై సర్వత్రా చర్చ



**వాషింగ్టన్ ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ ఎట్టకేలకు తన డ్రెస్సింగ్ స్టయిల్‌లో మార్పు చేశారు. రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం మొదలైనప్పటి నుంచి మిలిటరీ దుస్తుల్లోనే కనిపిస్తున్న ఆయన.. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో జరిగిన సమావేశానికి బ్లాక్ కలర్ డిజైనర్ సూట్ లో హాజరై అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సమావేశంలో ఆయన వస్త్రధారణ ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది.ఈ సూట్‌ను ఉక్రెయిన్‌కు చెందిన ప్రముఖ డిజైనర్ విక్టర్ అనిసిమోవ్ (61) రూపొందించారు. అది కేవలం దౌత్యపరమైన సమావేశం కోసమే కాకుండా, శాంతి చర్చలకు ఒక 'లక్కీ చార్మ్'గా పనిచేస్తుందని డిజైనర్ ఆశాభావం వ్యక్తంచేశారు. జెలెన్‌స్కీ యుద్ధకాలపు ఇమేజ్‌కు, సాధారణ పౌర శైలిని జోడించే ప్రయత్నం చేశామని అనిసిమోవ్ తెలిపారు. వాషింగ్టన్‌లో జరిగిన సమావేశంలో జెలెన్‌స్కీ వస్త్రధారణను ట్రంప్ కూడా ప్రశంసించడం గమనార్హం. గత ఫిబ్రవరిలో వీరిద్దరి మధ్య జరిగిన సమావేశం కాస్త ఉద్రిక్తంగా సాగింది. ఆ సమయంలో జెలెన్‌స్కీ దుస్తులపై ఓ అమెరికన్ జర్నలిస్ట్ చేసిన విమర్శలను అనిసిమోవ్ తీవ్రంగా ఖండించారు. వారు మా జీవన విధానాన్ని అర్థం చేసుకోలేకపోతున్నారని నిరాశ కలిగిందని అప్పట్లో వ్యాఖ్యానించారు. కాగా రష్యాతో యుద్ధం ముగిసే వరకు సూట్ ధరించనని, గడ్డం కూడా గీయనని 2022లో జెలెన్‌స్కీ ప్రతిజ్ఞ చేశారు. అయినప్పటికీ ఈ కీలక సమావేశం కోసం ప్రత్యేకంగా సూట్ ధరించడం దౌత్య వర్గాల్లో ఆసక్తి రేకెత్తించింది. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు, నాటో సమావేశంలో కూడా జెలెన్‌స్కీ అనిసిమోవ్ రూపొందించిన దుస్తులనే ధరించారు.

## వనపర్తి యువకుడికి దేశవ్యాప్తంగా ఘనత

-నీట్ పీజీలో 16వ ర్యాంక్

**వనపర్తి,ఆగస్టు 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి యువకుడు సురవరం రిత్విక్ రెడ్డి 2025 నేషనల్ ఎలిజిబిలిటీ అండ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్- పీజీ) పరీక్షల్లో అఖిల భారత స్థాయిలో 16వ ర్యాంక్ సాధించి జిల్లా గౌరవాన్ని పెంచాడు. రిత్విక్ హాల్‌టికెట్ నం. 25661193260, సాధించిన మార్కులు 684 పొంది దేశంలో 16వ ర్యాంకు సాధించాడు ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు స్వప్న, భాస్కర్ రెడ్డిలు ఆనందం వ్యక్తం చేస్తూ "ఈ విజయానికి రిత్విక్ కష్టపడి చదివిన శ్రమతో పాటు



తాతయ్య, నానమ్మల ఆశీర్వాదం కూడా తోడైంది. మా కుటుంబానికి ఇది గర్వకారణం" అన్నారు. నీలగిరి ఎక్స ప్రెస్ రిపోర్టర్‌తో మాట్లాడుతూ రిత్విక్ రెడ్డి "రెండు చిన్న తప్పిదాల వలన రెండవ ర్యాంక్ చేజారింది. అయితే దేశంలో 16వ ర్యాంక్ రావడం నాకు గర్వంగా ఉంది" అని పేర్కొన్నారు. రిత్విక్ విజయం వనపర్తి పట్టణంలో ఆనందాన్ని నింపింది. బంధుమిత్రులు, అభిమానులు ఫోన్ ద్వారా అభినందనలు తెలియజేస్తూ త్వరలో శాలువాలతో ఘన సన్మానం చేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# బిజినెస్

## చిన్న కార్లు చౌక

న్యూఢిల్లీ, ఆగస్టు

చిన్న కార్ల ధరలు మరింత తగ్గనున్నాయి. కార్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించేయోచనలో కేంద్ర ప్రభుత్వం ఉండటమే ఇందుకు కారణమని హెచ్ఎస్‌బీసీ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఈ నిర్ణయంతో చిన్నకార్లతోపాటు పలు కార్ల ధరలు 8 శాతం వరకు తగ్గనున్నాయని పేర్కొంది. ప్రస్తుతం ప్యాసింజర్ వాహనాలపై 28 శాతంతోపాటు అదనంగా సెస్‌ను విధిస్తున్నారు. ఈ జీఎస్టీ తగ్గించడంతో చిన్న కార్ల ధరలు 8 శాతం వరకు తగ్గనుండగా, లగ్జరీ కార్లు 3-5 శాతం వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొంది. దీంతో కేంద్ర ప్రభుత్వం 4-5 బిలియన్ డాలర్ల ఆదాయం కోల్పోనున్నది.



## బేసిక్ ఐఫోన్ 18 మోడల్ వచ్చే ఏడాది రిలీజ్ కావడం లేదు.. ఎందుకంటే




న్యూఢిల్లీ

యాపిల్ సంస్థ ప్రతి ఏడాది ఐఫోన్ మోడళ్లను రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే వచ్చే ఏడాది ఐఫోన్ 18 (iPhone 18)మోడల్‌ను రిలీజ్ చేయడం లేదని తెలిసింది. ఐఫోన్ 18 బేసిక్ వర్షన్ ఐఫోన్‌ను 2027లో రిలీజ్ చేయనున్నట్లు ఓ నివేదిక ద్వారా వెల్లడైంది. సెప్టెంబర్ 2026లో ఐఫోన్ 18 బేసిక్ మోడల్ రిలీజ్ కావడం లేదని యాపిల్ కంపెనీ తన భాగస్వామ్య కంపెనీలకు చెప్పింది. వచ్చే ఏడాది హయ్యర్ ఎండ్ మోడల్స్‌ను ఆవిష్కరించనున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది. స్టాండర్డ్ ఐఫోన్ 18, ఎంట్రీ లెవల్ ఐఫోన్ 18ఈ మోడల్స్ మాత్రం 2027 తొలి అర్ధభాగంలో రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. సెప్టెంబర్ 2026లో ఫోల్డబుల్ ఐఫోన్‌ను యాపిల్ కంపెనీ లాంచ్ చేయాలని భావిస్తున్నట్లు ఓ నివేదిక ద్వారా తెలిసింది. దీనితో పాటు ఐఫోన్ 18 ఎయిర్, ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రోమ్యాక్స్ రిలీజ్ అవుతాయి. కేవలం ప్రీమియం మోడళ్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. అయితే బేస్, ఎంట్రీ లెవల్ వర్షన్స్ మాత్రం మరో ఆరు నెలల తర్వాత రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. ఫోల్డబుల్ ఐఫోన్, ఐఫోన్ 18 ప్రో మోడల్స్ వచ్చే ఏడాది రెండో భాగంలో రిలీజ్ కానున్నట్లు టెక్ విశ్లేషకుడు మింగ్ చి కూవో పేర్కొన్న విషయం తెలిసిందే. ఇక స్టాండర్డ్ ఐఫోన్ 18, ఐఫోన్ 18ఈ మోడళ్లు మాత్రం 2027లో రిలీజ్ అవుతాయన్నారు.

## తులంపై భారీగా తగ్గిన బంగారం ధర.. ఏపీ, తెలంగాణలో ఎంతంటే..

బంగారం ధరలు దిగి వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా పరుగులు పెడుతున్న పసిడి ధరలకు.. గత ఐదారు రోజుల నుంచి క్రమంగా దిగి వస్తోంది. ఎంత తగ్గిన ప్రస్తుతం తులం బంగారం కోనాలంటే లక్ష రూపాయలు పెట్టుకోవాల్సిందే. ఒకప్పుడు 90 వేల వరకు ఉన్న బంగారం ధర.. ప్రస్తుతం లక్ష రూపాయలు దాటేసింది. అయితే నిన్నటితో పోల్చుకుంటే తాజాగా ఆగస్ట్ 20వ తేదీని తులం బంగారం ధరపై రూ.430 వరకు దిగి వచ్చింది. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర 1,00,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 92,340 ఉంది. ఇక 18 గ్రాముల బంగారం ధర 75,550 రూపాయలు ఉంది. ఇక వెండి విషయానికొస్తే దీని ధర కూడా అతి స్వల్పంగా తగ్గింది. ప్రస్తుతం కిలో సిల్వర్ ధర 1,15,900 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో తులం ధర ఎంత ఉందో




తెలుసుకుందాం. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. గోల్డ్‌కు సంబంధించిన వెబ్‌సైట్ల ద్వారా అందిన సమాచారం ప్రకారమే ధరలను అందిస్తున్నాము. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.

1. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,00,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
2. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,00,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
3. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,890 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,490 రూపాయలు ఉంది.
4. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
5. కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
6. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
7. కేరళలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
8. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.

# స్పోర్ట్స్

## ఆసియా కప్‌లో శ్రేయాస్ అయ్యర్‌కు దక్కని చోటు.. అసంతృప్తిని వ్యక్తం చేసిన అభిషేక్ నాయర్

వచ్చే నెలలో యూఏఈ వేదికగా జరుగనున్న ఆసియా కప్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చోటు కల్పించకపోవడంపై అందరినీ ఆశ్చర్యపరిచింది. ఛాంపియన్స్ ట్రోఫీలో సత్తా చాటిన, ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ వరకు నడిపించిన అయ్యర్‌కు 15 మంది సభ్యుల జట్టులోనే కాకుండా, ఐదుగురు స్టాండ్‌బై ఆటగాళ్ల జాబితాలో కూడా చోటు దక్కలేదు. దాంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే బీసీసీఐ నిర్ణయంపై టీమిండియా మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశాడు. 'శ్రేయస్ అయ్యర్ లాంటి స్టార్ ఆటగాడు కనీసం రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో కూడా ఎలా లేడో నాకు అర్థం కావడం లేదు. అతడిని 20 మందితో కూడిన జట్టులో ఎందుకు తీసుకోలేదో



తెలియడం లేదు. ఈ నిర్ణయం అతనికి జట్టులో ప్రాధాన్యత ఇవ్వడం లేదు అనే స్పష్టమైన సంకేతం ఇస్తుంది' అని పేర్కొన్నాడు. సెలక్షన్ అనేది కేవలం ఆటగాడి ప్రతిభను మాత్రమే కాకుండా, కొంతమంది వ్యక్తుల ఇష్టాలకు ఆధారపడి ఉండవచ్చని నాయర్ వ్యాఖ్యానించాడు. అయితే, జట్టులో చోటు కల్పించకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్పందించారు. 'శ్రేయస్ తప్పేమీ లేదు. తాము కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. ప్రస్తుతానికి అతను తన అవకాశం కోసం ఎదురు చూడాల్సిందే' అని కామెంట్ చేశాడు. అలాగే, అభిషేక్ శర్మ బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉన్న ఆటగాడు కావడంతో యశస్వి జైస్వాల్ వంటి ఆటగాడిని పక్కన పెట్టడం అనివార్యమైందని అగార్కర్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ 17 మ్యాచ్‌లలో 175.07 స్ట్రయిక్ రేట్‌తో 604 పరుగులు చేసి, అత్యధిక స్కోరర్ చేసిన ఆరో ప్లేయర్‌గా నిలిచాడు. ఫుల్ ఫామ్‌లో ఉన్న ఆటగాడిని కీలకమైన టోర్నమెంట్‌కు ఎంపిక చేయకపోవడంపై క్రీడా వర్గాల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## చిక్కుల్లో పాకిస్తాన్ మాజీ కెప్టెన్..


### వసిం అక్రమ్‌పై సైబర్ క్రైమ్ ఏజెన్సీకి ఫిర్యాదు..



పాకిస్తాన్ మాజీ కెప్టెన్ వసిం అక్రమ్ చిక్కుల్లో పడ్డాడు. గ్యాంబ్లింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌కు ప్రచారం చేస్తున్న మాజీ బౌలర్‌పై సైబర్ క్రైమ్ ఏజెన్సీకి ఫిర్యాదు చేశారు. జూదం, బెట్టింగ్ యాప్స్‌ను ప్రోత్సహిస్తున్న అక్రమ్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ముహమ్మద్ ఫైజ్ లాహెూర్‌లోని నేషన్ సైబర్ క్రైమ్ ఏజెన్సీకి ఫిర్యాదు చేశాడు. విదేశీ బెట్టింగ్ యాప్ 'బాజీ'తో అక్రమ్‌కు సంబంధం ఉందని ఫైజ్ ఆరోపించారు. పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ ఈ బెట్టింగ్ యాప్ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నాడన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ అయిన పోస్టర్, వీడియో క్లిప్‌లో వసీం అక్రమ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌కు మద్దతు తెలుస్తోందని.. ఇది యాప్‌పై సాధారణ ప్రజల్లో ఆసక్తిని పెంచిందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ క్రైమ్స్ యాక్ట్ 2016 కింద అక్రమ్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫైజ్ సైబర్ క్రైమ్ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశాడు. ఇదిలా ఉండగా.. భారత్‌లో బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన పలువురు సెలబ్రిటీలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నిస్తున్నది. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన అనేక కేసులను ఏజెన్సీ దర్యాప్తు చేస్తోంది. చాలామంది పెట్టుబడిదారులను రూ.కోట్లల్లో మోసం చేయడం, పెద్ద మొత్తంలో పన్ను ఎగవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఆ యాప్‌కు సంబంధించిన ప్రకటనల్లో పాల్గొన్న వ్యక్తులు, ముఖ్యంగా సినీతారలు, క్రికెటర్లపై ఈడీ చర్యలు చేపడుతున్నది. ఈ కేసులో ఈడీ చాలా మంది నటీనటులు, ప్లేయర్స్‌ను ప్రశ్నించింది. ఈ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్ ప్రజల నుంచి డబ్బును దోచుకుంటున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లు తమను తాము నాలెడ్జ్ ఆధారిత గేమింగ్‌గా చూపించుకుంటాయని, కానీ నకిలీ అల్గారిథమ్‌ల ద్వారా అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహిస్తాయని దర్యాప్తులో వెల్లడైంది.

## యజ్వేంద్ర చాహల్‌తో విడాకులపై స్పందించిన ధనశ్రీవర్మ..!

టీమిండియా క్రికెటర్ యజ్వేంద్ర చాహల్‌తో విడాకులపై ఆయన మాజీ భార్య, ప్రముఖ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ తొలిసారిగా స్పందించారు. విడాకుల సమయంలో కోర్టులో ఎదుర్కొన్న మానసిక వేదనను, ఆ తర్వాత జరిగిన టీ-షర్ట్ వివాదాన్ని ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నారు. కోర్టులో తీర్పు వెలువరించే సమయంలో ఆమె తన భావోద్వేగాలను కంట్రోల్ చేయలేక, అందరితో కలిసి కన్నీళ్లు పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' పాడ్‌కాస్ట్‌లో ధనశ్రీ మాట్లాడింది. 'విడాకుల రోజున మేమిద్దరం కూడా మానసికంగా సిద్ధమయ్యే ప్రయత్నం చేసాం. కానీ, తీర్పు ఇవ్వబోతున్నప్పుడు, నా భావోద్వేగాలను అదుపు చేయలేకపోయాను. ఆ క్షణంలో నేను ఎంత బాధపడుతానో చెప్పలేక ఒక రకంగా ఏడ్చేశాను. ఆ తర్వాత చాహల్ అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయారు' అని చెప్పింది. విడాకుల సమయంలో చాహల్ ధరించిన 'బీ యువర్ ఓన్ షుగర్ డాడీ' అని రాసి ఉన్న టీ-షర్ట్ పెద్ద వివాదాన్ని రేపింది. దీనిపై ధనశ్రీ స్పందిస్తూ 'ఈ విషయంలో ప్రజలు నన్నే




నిందిస్తారని మేం ముందే ఊహించాం. టీ-షర్ట్ గురించి తెలిసేలోపే.. నాపై నిందలు మోపుతారనే అభిప్రాయం ఏర్పడింది' అని తెలిపింది. కోర్టు నుంచి బయటకు వచ్చిన తర్వాత చాహల్ టీ-షర్ట్‌కి సంబంధించిన వీడియోలను చూసి ఆమె ఆశ్చర్యపోయానని చెబుతూ.. 'అరే, వాట్సాప్‌లో చెప్పొచ్చు కదా! అలా ఎందుకు వేసుకున్నాడో?' అని ఆమె వ్యాఖ్యానించారు. ఇలాంటి సున్నితమైన విషయాలను ఎంతో పరిపక్వతతో చూసుకోవాలని భావించానని అన్నారు. 'ప్రజలను ఆకట్టుకోవడం కోసం అనాలోచిత వ్యాఖ్యలు చేయడం నాకు ఇష్టం లేదు. మా కుటుంబ విలువలను, అతని కుటుంబ గౌరవాన్ని కాపాడాలనే భావనతోనే అలా స్పందించాను' అని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పరిస్థితిని వివరిస్తూ 'మహిళగా, బంధాన్ని నిలబెట్టుకోవాలని, అన్నింటినీ మినహాయించుకొని జీవనం సాగించాలని మనం నేర్చుకుంటాం. మన తల్లులు ఎంతో గౌరవంగా ఆ మాటలు చెప్పినట్లయితే, అది నిజమే' అని తెలిపారు. పెళ్లి బంధంలో ఉన్నప్పుడు, తన భర్త చాహల్‌కు తాను అండగా నిలిచానని, చిన్న చిన్న విషయాల నుంచి పెద్ద విషయాల వరకు అతనితో అంగీకారంగా ఉంటూ ఎప్పుడూ కృషి చేశానని ధనశ్రీ గుర్తు చేసుకున్నారు. చాహల్, ధనశ్రీ వర్మ 2020లో వివాహం చేసుకున్న తర్వాత ఐదేళ్ల వివాహ బంధం ముగియడంతో ఈ విడాకులు తీసుకున్న విషయం ఇటీవల వార్తల్లో నిలిచింది.